# 30-A

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం పేపర్ - 2 (తెలుగు మీడియం)

## పార్టు - ఎ & బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 40) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ – ఎ తో పాటు పార్ట్ – బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3.00 గం. సమయం ఉంటుంది.
4. పార్ట్–ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్–బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలోనే రాయాలి.
5. పార్టు – ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయాలి.
7. సమాధానం స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్ – 3 లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30

## పార్ట్ – ఎ

### సెక్షన్ - I

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. 4×1 = 4 మా ॥

1. ఫ్రెంచి విప్లవానికి గల ఏవైనా రెండు కారణాలు రాయండి.
2. కింది వాక్యాన్ని సరిచేసి రాయండి.
   "19వ శతాబ్దంలో జరిగిన సాంస్కృతిక మార్పులను వివరించడానికి చరిత్రకారులు 'విప్లవం' అన్న పదాన్ని వాడుతున్నారు."
3. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే నినాదాలను ప్రపంచానికి అందించిన విప్లవం ఏది?
4. ఇంగ్లాండ్ విప్లవాన్ని మహోన్నత లేక రక్తరహిత విప్లవం అని ఎందుకంటారు?

## సెక్షన్ – II

సూచనలు : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 5×2 = 10మా ॥

5. విప్లవాలలో మహిళలు నిర్వహించిన పాత్రను గురించి ప్రశంసిస్తూ రాయండి.

6. బైబిలును ముద్రించిన తర్వాత ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులు ఏవి?


7. క్యాథలిక్ చర్చిని ఏ అంశాలలో ప్రొటెస్టెంట్‌లు విమర్శించారు?

8. కింది ఇవ్వబడిన పదాలను సరైన క్రమంలో ఉపయోగించి పట్టికను నింపండి.
(వాణిజ్యవేత్తలు, కూలీనవర్గం, మతాధిపతులు, రైతులు, సేవకులు)

| మొదటి ఎస్టేట్ | రెండవ ఎస్టేట్ | మూడవ ఎస్టేట్ |
|---|---|---|
| | | |

గమనిక: పట్టికను జవాబు పత్రంలోనే రాయండి.

9. కింద ఇవ్వబడిన యూరప్ పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



ఎ) ఒక ద్వీపదేశం పేరు రాయండి

బి) ఫ్రాన్స్‌కు తూర్పు సరిహద్దుగాగల పొరుగుదేశం ఏది?

## సెక్షన్ – III

సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 4×4 = 16 మా ॥

10. 'మానవతావాద ఆలోచనలు' లో గల ముఖ్యమైన సూత్రాలు ఏమిటి?

(లేదా)

ప్రస్తుతం మనం రాజ్యాంగం ద్వారా పొందుతున్న ఏయే హక్కుల మూలాలు ఫ్రెంచి విప్లవంలో ఉన్నాయి? వివరించండి.

11. "ముద్రించబడిన పుస్తకాలు మన జీవితాలలో ఇంకా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి" అన్న వాక్యంతో మీరు ఏకీభవిస్తారా? మీ సమాధానాన్ని సమర్థించుకోండి.

(లేదా)

"ప్రాతినిధ్యం లేనిదే పన్నులేదు" అనే నినాదాన్ని అమెరికా వలస రాష్ట్రాల ప్రజలు లేవనెత్తారు. దీనిపై వ్యాఖ్యానించండి.

12. పట్టికను పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

| సంవత్సరం | సంఘటన |
|---|---|
| 1498 | వాస్కోడిగామా కాలికట్‌ను చేరుకున్నాడు |
| 1525 | జర్మనీలో రైతాంగ తిరుబాటు |
| 1640–1660 | సుదీర్ఘ పార్లమెంట్ |
| 1793–1794 | భీతావహ పాలన |


ఎ) భీతావహ పాలన నాయకుడెవరు?

బి) భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్నదెవరు?

సి) సుదీర్ఘ పార్లమెంట్ అనగానేమి?

డి) 1525లో జరిగిన సంఘటన ఏది?

(లేదా)




పైన ఇవ్వబడిన చిత్రాన్ని పరిశీలించి కింద ప్రశ్నలకు సమాదానాలు రాయండి,

ఎ) రాజుకు ఉన్న ప్రత్యేకమైన అధికారం ఏది?

బి) మంత్రులు ఎవరి నియంత్రణలో ఉంటారు?

సి) కార్యనిర్వాహక విభాగంలో ఎవరు ఉన్నారు?

డి) ఫ్రెంచి రాజ్యాంగం ప్రకారం ఎవరికి ఓటుహక్కు లేదు?

13. మీకివ్వబడిన ప్రపంచపటంలో కింది వానిని గుర్తించుము.

ఎ) అమెరికా

బి) ఫ్రాన్స్

సి) ఇటలీ

డి) ఫిలిఫైన్స్

(లేదా)

మీకివ్వబడిన ప్రపంచపటంలో కొలంబస్, వాస్కోడిగామా, మాజిలాన్, అమెరిగో వెస్పూచీల నౌకాయాన మార్గాల్ని గుర్తించండి.

Regd.No. [ ] **30-B** Marks: [ ]

# సంగ్రహణాత్మక మదింపు - 1 (2017 - 18)

## సాంఘికశాస్త్రం పేపర్ - 2 (తెలుగు మీడియం)

## పార్టు - బి

తరగతి: 9 (గరిష్ఠ మార్కులు: 10)

| విద్యా ప్రమాణం | AS 1 16M | | | | | AS 2 4M | AS 3 6M | | AS 4 4M | AS 5 6M | | AS 6 4M | | | మొత్తం | గ్రేడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న సంఖ్య | 1 | 2 | 6 | 7 | 14-33 | 11 | 8 | 12 | 10 | 9 | 13 | 3 | 4 | 5 | 40 | |
| పొందిన మార్కులు | | | | | | | | | | | | | | | | |
| మొత్తం | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : .................................................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు ½ మార్కు

$20 \times \frac{1}{2} = 10$

14. మొదటగా ముద్రితమైన గ్రంథం ( )
ఎ) రామాయణం బి) మహాభారతం సి) ఖురాన్ డి) బైబిల్

15. చర్చి విధించిన పన్ను ( )
ఎ) టైథ్ బి టెయిలే సి) లివర్‌లు డి) క్లెర్జీ

16. యూరప్‌లో మధ్యయుగంలో ఆదిపత్యం వహించిన సామాజిక వ్యవస్థ ( )
1) ఫ్యూడలిజం బి) లౌకికవాదం సి) సామ్యవాదం డి) నాజీజం

17. ఇటలీ రాజధాని నగరం ( )
ఎ) పారిస్ బి) బెర్లిన్ సి) రోమ్ డి) లండన్

18. లోపలి శరీర భాగాలను, వ్యవస్థలను అధ్యయనం చేయడానికి మనిషి శరీరాన్ని కోసిన మొదటి వ్యక్తి ( )
ఎ) ఆండ్రియాస్ వెసాలియస్ బి) అల్బ్రెక్ట్ డ్యూరర్ సి) డొనాటెల్లా డి) ఎరాస్మస్

19. లియోనార్డో డావెన్సీకి చెందని అంశం. ( )
ఎ) ది లాస్ట్ సప్పర్ బి) మోనాలిసా సి) ఎగిరేయంత్రం డి) పైటా

20. జతపరచండి. ( )

1) గుటెన్‌బర్గ్ ( ) ఎ) వైద్యాచార్యుడు

2) ఎరాస్మస్ ( ) బి) ప్రైయిస్ ఆఫ్ ఫాలీ

3) వెసాలియస్ ( ) ఎ) ముద్రణయంత్రం

ఎ) 1-a, 2-b, 3-c బి) 1-c, 2-b, 3-a

సి) 1-a, 2-c , 3-b డి) 1-b, 2-c, 3-a

21. సరైన వాక్యాన్ని గుర్తించండి. ( )

1) ఇటలీ దేశానికి చెందిన గెలీలియో దూరదర్శినికి మెరుగులు దిద్దాడు.

2) 1453 వ సంవత్సరంలో కాన్‌స్టాంటినోపుల్ తురుష్కుల చేతుల్లోకి వెళ్ళింది.

ఎ) 1 మాత్రమే సరైనది బి) 2 మాత్రమే సరైది

సి) రెండూ సరైనవే డి) రెండూ సరైనవి కావు

22. ఫ్రాన్స్‌కు చెందని అంశం ఏది? ( )

ఎ) డైరెక్టరీ పాలన బి) బీతావహపాలన

సి) లూయీ XVI పాలన డి) ప్రాతినిధ్యం లేనిదే పన్నులేదు

23.  పక్క చిత్రాన్ని గుర్తించండి. ( )

ఎ) ది బ్లూ గర్ల్ బి) మోనాలిసా సి) ది లాస్ట్ సప్పర్ డి) పైటా

24. 400-1300 సంవత్సరాలు ( )

ఎ) ఆధునిక యుగం బి) తొలి ఆధునికకాలం సి) మధ్యయుగం డి) పురాతనకాలం

25. మధ్యయుగంలో యూరప్ వర్తకులు ఏ ఏ దేశాలతో వ్యాపారం చేసేవారు. ( )

1) ఈజిప్ట్ 2) భారతదేశం 3) అరేబియా 4) చైనా

ఎ) 1 మాత్రమే బి) 1, 2 మాత్రమే సి) 1, 2, 3 మాత్రమే డి) పైవన్నియు

26. నికోలోమాకియ వెల్లి రచించిన 'ది స్పిరిట్ ఆఫ్ లాస్' తెలుపునది. ( )

ఎ) పాలకులు రాజకీయాలు బి) మత విషయాలు - చర్చలు

సి) మహిళలు - ఆకాంక్షలు డి) సముద్రమార్గాల అన్వేషణ

27. ______ అనే యువ మత గురువు కాథలిక్కు చర్చికి వ్యతిరేకంగా ప్రచారోద్యమం మొదలుపెట్టాడు ( )

ఎ) ఎరాస్మస్ బి) ఇసాబెల్లా సి) మార్టిన్ లూథర్ డి) థామస్ మూర్

28. ఇంగ్లాండును పాలించిన రాజవంశం ( )

ఎ) స్టువర్ట్ బి) బ్రిటీష్ సి) జార్ డి) ఖిల్జీ

29. అంతర్యుద్ధం ( )
ఎ) ప్రపంచ యుద్ధాలు బి) ప్రచ్ఛన్న యుద్ధం
సి) ఫ్రాంకో ప్రష్యా యుద్ధం డి) పౌరయుద్ధం

30. మహోన్నత విప్లవం సంబంధించిన దేశం ( )
ఎ) ఫ్రాన్స్ బి) ఇంగ్లాండ్ సి) భారతదేశం డి) రష్యా

31. అమెరికా ఏ దేశం నుండి స్వాతంత్ర్యం పొందింది. ( )
ఎ) ఇంగ్లాండ్ బి) జర్మనీ సి) ఫ్రాన్స్ డి) హాలండ్

32. ఇవ్వబడిన సంఘటనలను కాలక్రమంలో వరుసగా అమర్చండి. ( )
1) ఫ్రెంచి విప్లవం 2) అమెరికా స్వాతంత్ర్యం 3) ఇంగ్లాండు-మహోన్నత విప్లవం
ఎ) 1, 2, 3 బి) 3, 2, 1 సి) 2, 3, 1 డి) 1, 3, 2

33. ఇవ్వబడిన దేశాలను తూర్పునుంచి పడమరకు వరుసగా అమర్చండి. ( )
1) చైనా 2) ఇంగ్లాండ్ 3) అమెరికా
ఎ) 1, 2, 3 బి) 1, 3, 2 సి) 3, 2, 1 డి) 2, 3, 1

